మాదాసి కురుమల సమస్యలు పరిష్కరిస్తాం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

శివమహాపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ అర్బన్, ఫిబ్రవరి27 : మాదాసి కు రుమల సమస్యలను పరిష్కరిస్తామని మక్త ల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మం గళవారం మక్తల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కా ర్యాలయంలో అమరచింతలో మాదాసి కు రుమలకు కమ్యూనిటీ భవనం నిర్మించడంతోపాటు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించగా సానుకూలంగా స్పందించారు. మక్తల్ ప ట్టణంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో శివమహాపూజ వేడుకలు నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన మహాపూజలో భాగంగా కలశపూజ, స్వామివారి విగ్రహ ఊరేగింపు, లక్షపుష్పార్చన, అభిషేకం, మ హామంగళ హారతి వంటి కార్యక్రమాలను నిర్వహించా రు. అనంతరం తాళంపల్లి రమేశ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉదయం స్వా మి వారి ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు కుటుంబ సమేతంగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీమల్లికార్జున్ దంపతులు, నేరడ్‌గమ్ మఠాధిపతి పంచ మ సిద్ధలింగస్వామి, గురుస్వాములు వెంక ట్‌రెడ్డి, శేషగిరి, రాజు, భక్తులు ఉన్నారు.

డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 27: మక్తల్ ప్ర భుత్వ దవాఖానలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మక్త ల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ మక్తల్ పరిసర ప్రాంతాల్లో 60నుంచి 70మంది దాకా డయాలసిస్ వ్యాధితో బాధపడుతు న్నారని, వారు వారంలో మూడు నుంచి నాలుగుసార్లు డయాలసిస్ చేసుకోవడానికి మహబూబ్‌నగర్, నారాయణపేట తదితర ప్రాంతాలకు వెళ్తుంటారని మక్తల్‌లో డయా లసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే అలాంటి వారికి ఇబ్బందులు తప్పుతాయన్నారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిం చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో వెంకటేశ్, గోలపల్లి నారాయణ, రాజు, నాగేశ్, నరేందర్, వెంకటేశ్, కర్రం పర శురాం తదితరులు ఉన్నారు.

విద్యార్థి అపహరణకు యత్నం

హాస్టల్‌లో విద్యార్థితో వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

మూసాపేట, ఫిబ్రవరి 27 : మండల కేంద్రం లోని ఎస్సీ వసతి గృహానికి చెందిన 4వ తరగతి చదు వుతున్న తేజను అపహరించేం దుకు యత్నించా రు. మంగళవా రం పాఠశాలలో సాయంత్రం 3:30గంటలకు మూత్రానికి వెళ్లగా ఓ గుర్తు తెలియని వ్యక్తి తేజను వెంబడించాడు. దీంతో తేజ భయపడి వెంటనే పాఠశాల ప్రహరీలోకి పరుగెత్తు కుంటూ వెళ్లాడు. విషయం తోటి విద్యా ర్థులు, ఉపాధ్యాయులకు చెప్పడంతో విషయం తెలుసుకున్న గ్రామ యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ వ్యక్తి కోసం గాలించారు. ఎక్కడా ఆ వ్యక్తి కన్పించపో యేసరికి అందరూ పోలీసులకు సమా చారం ఇచ్చారు. దీంతో పోలీసులు హాస్టల్ వద్దకు చేరుకొని విషయం తెలుసుకు న్నారు. వారం రోజుల కిందట ఇదే హాస్టల్ వద్ద రాత్రి సమయంలో నలుగురు వ్యక్తులు పిల్లల అపహరణ కోసం ప్రయత్నించారు. వారంలో రెండు పర్యాయాలు పిల్లల అప హరణకు యత్నించడంతో గ్రామస్తులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళ నకు గురవుతున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Balanagar గ్రామానికి చెందిన Polemoni Ravi Teja S/o Chendraiah Polemoni, aged 33 years, Occ: Business, R/o H.No. 9-96, Station road, Balanagar Village & Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ గారికి ఇచ్చి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇచ్చి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కులు, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇచ్చి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house plot No.52 extent 190 Sq.yards, Nandagiri hills, in Sy.No. 3/A*A, 3/AA*A, 3/A-AA, 3/AA-AA, situated within the limits of Balanagar Village & Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** Plot No.51, **West:** Plot No.53, **North:** 33 ft Road, **South:** Plot No.55.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Badepally గ్రామానికి చెందిన Pastham Narsimulu S/o Karrenna, aged 52 years, Occ: Coolie, R/o H.No.31-16/3, Gourishankar Colony, Badepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ గారికి ఇచ్చి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇచ్చి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కులు, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇచ్చి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house plot No.217 extent 200 Sq.yards, in Sy.No.575, 576, 577, 578, 579, 583, 584, 585, 586, 587, 588, 589, 590, 591, 592, 593, 594, 596 & 601 known as Harijan Nivas, situated within the limits of Gangapur Village, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** 33 Ft. Road, **West:** Plot No.210, **North:** Plot No.218, **South:** Plot No.216

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

ఈవ్ టీజింగ్‌పై అవగాహన

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 27: ఈవ్ టీ జింగ్ పేరుతో అ మ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తప్ప వని ఏఎస్సై శ్రీదేవి హెచ్చరించారు. మంగళవారం మక్త ల్ కస్తుర్బా పాఠశాల లో ఈవ్‌టీజింగ్‌పై విద్యార్థినులకు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. కా ర్యక్రమంలో షీటీ ఎం కానిస్టేబుల్ బా లరాజు, ఉపాధ్యా యులు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర : ప్రేరణ తరగతుల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దేవరకద్ర, ఫిబ్రవరి 27 : విద్యార్థి దశ నుం చే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకో వాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో దేవర కద్ర, చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలంలో ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసి స్తున్న పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగ తులను నిర్వహించారు. ఈ సందర్భంగా వి ద్యార్థులకు ఇంపాక్ట్ సంస్థకు చెందిన మోటివే టర్స్‌చే విద్యార్థుల పరీక్షలో పాటించావల్సిన అంశాలపై వివరాంచారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడతూ ప్రతి వి ద్యార్థి చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చ దివితే భవిష్యత్‌లో బంగారు భవిష్యత్ ఉం టుందన్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన వి ద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నా రు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐలు గోపినాథ్‌రెడ్డి, అమర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, దేవరకద్ర, చిన్నచిం తకుంట, కౌకుంట్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

సీసీ రోడ్లకు నిధులు మంజూరు

కోయిలకొండ, ఫిబ్రవరి 27 : మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కేంద్రం నుంచి సీసీ రో డ్ల నిర్మాణానికి రూ.కోటి 57లక్షలు మంజూరై నట్లు బీజేపీ మండలాధ్యక్షుడు మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మంజూరు అయిన పనులను త్వరగా ప్రా రంభించి నాణ్యతతో చేపట్టాలని సూచించారు.

రాజీమార్గమే రాజమార్గం

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 27: తగాదాల్లో కేసులు చేసుకున్నటువంటి వ్యక్తులు రాజీమా ర్గంతోనే ముందుకు కదిలి కేసులు కొట్టి వే యించుకోవాలని సీఐ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం సాయంత్రం మక్తల్ సర్కిల్ కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో సీఐ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ మార్చి 9వ తేదీన ఉంటుందన్నారు. మక్తల్ సర్కిల్ పరిధిలోని బాధితులు రాజీ పడ దగిన క్రిమినల్ సివిల్ కేసులతోపాటు భూతగా దా, చిట్‌ఫండ్, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలతోపాటు ట్రాఫిక్ కేసుల సైతం లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

ఆజాద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ఊట్కూర్, ఫిబ్రవరి 27 : చంద్రశేఖర్ ఆజా ద్‌ను ఆదర్శంగా తీసుకొని యువత పాలక ప క్షాల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పో రాటం చేయాలని పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దూ పిలుపునిచ్చారు. ఆజాద్ వర్ధంతిని పుర స్కరించుకొని సీపీఐ (ఎంఎల్- ప్రజాపంథా) ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు, కార్య కర్తలు ఆజాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, తిరుమలేశ్, గోవిందు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం

దామరగిద్ద, ఫిబ్రవరి 27 : మండలంలోని కా నుకుర్తి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన పీఈటీ చెన్నా రం వెంకటప్పను బజరంగ్‌దళ్ సభ్యులు మం గళవారం సన్మానించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు శరణప్ప, రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్, రాము, ఉపాధ్యాయులు విశ్వనాథ్, సునీత, కవిత, గౌతమి పాల్గొన్నారు.

గురుకుల నియామకాలు అవరోహణ క్రమంలో చేపట్టాలి

నారాయణపేటరూరల్, ఫిబ్రవరి 27 : తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో నియమి స్తున్న డీఎల్, జేఎల్, పీజీటీ, టీజీటీ పోస్టులు అవరోహణ క్రమంలో చేపట్టాలని అభ్యర్థులు నర్సింహ, శైలజ, చెన్నారెడ్డి, రాకేశ్, నర్సింహా చారి సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగ శవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మొ దట పీజీటీ ఫలితాలు విడుదల చేసి ఆ తర్వాత డీఎల్, జేఎల్ ఫలితాలు ప్రకటించడం వల్ల పో స్టులు బ్యాక్‌లాగ్ అవుతాయని, మెరిట్ అభ్య ర్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. అం దుకే ప్రభుత్వం మొదట డీఎల్, జేఎల్, పీజీటీ, టీజీటీ ఫలితాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

కూలీల సంఖ్యను పెంచాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఉపాధికూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ధన్వాడ, ఫిబ్రవరి 27 : ఉపాధి హామీ పథ కంలో కూలీల సంఖ్యను పెంచాలని, అదేవి ధంగా వారికి గిట్టుబాటు అయ్యేలా పనులు కల్పించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కో య శ్రీహర్ష అధికారులకు సూచించారు. మం గళవారం మండలంలోని కిష్టాపూర్ గ్రామం లో ఉపాధి కూలీ పనులను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ కూలీలకు దినసరిగా రూ.200 కూలి పడేలా పనులు కల్పించాలని, కూలీలు ఇష్టారాజ్యం గా ఎప్పుడు పడితే అప్పుడు పనులకు రాకుం డా ఉదయం 7 నుంచి మధ్యా హ్నం ఒంటి గంట వరకు పనులు చేయాలని సూచించా రు. ప్రస్తుతం పనులు లేకుండా గ్రామాల్లో కూలీలు ఖాళీగా ఉన్నారని వారికి పనులు క ల్పించాలని ఆదేశించారు.

అనంతరం నర్సరీ, పల్లెప్రకృతి వనం తదితర వాటిని పరిశీలించా రు. కార్యక్ర మంలో డీఆర్‌డీఏ పీడీ రాజేశ్వరి, ఎంపీడీవో సాయిప్రకాశ్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీవో మొగులప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక తదిత రులు పాల్గొన్నారు.

నిర్భయంగా పరీక్షలు రాయాలి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 27 : పదోతరగతి విద్యార్థులు ఎలాంటి ఒడిదుడుకులకు లోను కాకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ నోడల్ అధికారి నాగ్యా నాయక్ పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థు లకు మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు నోడల్ అధికారి నాగ్యానాయక్ హా జరై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం రిసోర్స్ పర్సన్లు విద్యార్థు లకు పరీక్షలు రాసే, విధానం, వివిధ సబ్జెక్టుల వారీగా వివరించారు.

కార్యక్రమంలో జీహెచ్ఎం దశరథ్‌నా యక్, రమాకాంత్, వెంకటేశ్వర్లు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27 : విద్యా ర్థులు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉం డాలని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ విజయకుమార్ అన్నారు. మంగ శవారం ఎన్టీఆర్ డిగ్రీ, పీజీ ఉమెన్ కప్ 202 3-24 పేరుతో ఏర్పాటు చేసిన క్రీడల్లో చద రంగం పోటీని కళాశాల ప్రిన్సిపాల్ ప్రారం భించి మాట్లాడారు. ఎన్టీఆర్ డిగ్రీ, అండ్ పీజీ ఉమెన్ కప్ పేరుతో ప్రారంభించిన ఈ క్రీడల ను ప్రతి సంవత్సరం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 27 : మండలంలో ని యన్మన్‌గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశా లలో పని చేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలపై నిరాధార మైన ఆరోపణలు చేసిన సామాజిక తెలంగా ణ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీరామ్‌నరేశ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గెస్ట్ లెక్చ రర్లు రవి, ముంతాజ్‌బేగం, మురళీగౌడ్, వెం కటేశ్వరమ్మ మంగళవారం డీఐఈవోకు విన తిపత్రం అందజేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తాము మాస్ కాపీయింగ్‌కు పాల్ప డుతున్నట్లు చెప్పడం విడ్డూరమన్నారు. శ్రీరా మ్‌నరేశ్, యన్మన్‌గండ్ల ప్రభుత్వ కళాశాలకు విద్యార్థులు రాకుండా అడ్డుకొని ప్రైవేటు కళా శాలలకు పంపుతున్నారని ఆరోపించారు.

నేడు డయల్ యువర్ ఆర్ఎం

మహబూబ్‌నగర్ టౌన్/నారాయణపేట రూరల్, ఫిబ్రవరి 27 : ఉమ్మడి జిల్లాలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి బుధ వారం డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్ఎం సుజాత మంగళవా రం ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు త మ సలహాలు, సూచనలను ఫోన్ : 99592 26295 నెంబర్‌కు ఉదయం 11నుంచి మ ధ్యాహ్నం 12గంటల వరకు తెలియజేయాల ని సూచించారు. అలాగే నారాయణపేట, కో స్గి పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు డిపో పరిధిలోని సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని నారాయణపేట డీఎం లక్ష్మీసుధ మంగళవారం ప్రకటనలో తెలిపారు. బుధ వారం ఉదయం 11 నుంచి 12గంటల వర కు డయల్ యువర్ డీఎం కార్యక్రమం ఉం టుందని, ప్రయాణికులు 7382826293కు ఫోన్ చేసి తమ సమస్యలు తెలిపారు.

ప్లాస్టిక్‌పై స్పెషల్ డ్రైవ్

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 27 : మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌పై స్పెషల్ డ్రైవ్ కొనసాగుతున్నది. మంగళ వారం జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్‌చౌ రస్తా, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో పారి శుధ్య విభాగ అధికారులు రవీందర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో తనిఖీలు నిర్వహించారు.

పోస్టర్ ఆవిష్కరణ

భూత్పూర్, ఫిబ్రవరి 27 : మండల కేం ద్రంలోని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న శ్రీమునిరంగస్వామి బ్రహ్మోత్సవాల పోస్ట ర్‌ను మంగళవారం ఆలయ ఆవరణలో కౌ న్సిలర్ నాగమ్మ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ ఈనెల 29 నుంచి మా ర్చి 7వ తేదీ స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయ ణగౌడ్, కమిటీ సభ్యులు మురళీధర్‌గౌడ్, నర్సింహులు, గోవర్ధన్‌గౌడ్, సురేశ్, విజ య్, ప్రేమ్‌కుమార్, యాదయ్య, వెంకట య్య పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

కోయిలకొండ, ఫిబ్రవరి 27: ఉపాధి హా మీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీవో కాశప్ప ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన వింజ మూరులో నిర్వహిస్తున్న ఉపాధి హామీ ప నులను పరిశీలించారు. ఆయన వెంట ఏపీ వో నర్సయ్య, టీఏ రవీందర్‌రెడ్డి ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

మక్తల్ టౌన్/మాగనూర్, ఫిబ్రవరి 27: లింగంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మ రమ్మతుల కారణంగా బుధవారం రెండు గ ంటలపాటు విద్యుత్ అంతరాయం ఉం టుందని ఏఈ రామకృష్ణ మంగళవారం ప్ర కటనలో పేర్కొన్నారు. మరమ్మతుల కార ణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామా లకు సాయంత్రం మూడు గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివే యనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మాగనూర్ మండలం నేరడ్‌గం సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం విద్యు త్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ దేవేందర్‌నా యుడు మంగళవారం ప్రకటనలో తెలి పారు. నేరడ్‌గం సబ్‌స్టేషన్ పరిధిలో మర మ్మతు పనుల కారణంగా బుధవారం మ ధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలి పివేయనున్నట్లు పేర్కొన్నారు.

విదేశీవిద్యకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, ఫిబ్రవరి 27 : ముఖ్య మంత్రి విదేశీ ఓవర్సీస్ విద్యా పథకం కో సం జిల్లాలోని అర్హులైన విద్యార్థులచే దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ సంక్షే మ జిల్లా అధికారి మహ్మద్ అబ్దుల్ రషీద్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇంజి నీరింగ్ డిగ్రీలో 60శాతం మార్కులు పొం ది పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యను అభ్యసించ దలచివారు, పీజీలో 60శాతం మార్కులు పొంది పీహెచ్‌డీ చేయవల్సిన విద్యార్థులు దీనికి అర్హులన్నారు. దరఖాస్తుదారుని కు టుంబ వార్షిక ఆదాయం రూ.5లక్షలలోపు ఉండాలన్నారు. అమెరికా, యూకే, ఆస్ట్రేలి యా, కెనడా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, దక్షిణకొరియా యూనివర్సిటీల్లో అడ్మిషన్ పొంది ఉండా లన్నారు. ఎంపికైన విద్యార్థులకు రెండు వి డుతల్లో రూ.20లక్షల ఉపకార వేతనం ఇ వ్వడంతోపాటు విమాన చార్జీలు రూ.60వే లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 20వ తేదీలోపు ww w.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దర ఖాస్తు ప్రతులతోపాటు ఒరిజినల్ సర్టిఫికె ట్లు, మూడు జతల జిరాక్స్ పత్రాలతో ఈనె ల 30వ తేదీలోపు కార్యాలయంలో అంద జేయాలని కోరారు.

తీలేరులో సైన్స్‌ఫెయిర్ ప్రారంభం

మరికల్, ఫిబ్రవరి 27 : విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫేయిర్ ఎంతో ఉపయోగపడుతుంద ని హెచ్ఎం అనురాధ అన్నారు. మంగళవా రం మండలంలోని తీలేరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను మాజీ సర్పంచ్ రేవతమ్మ, హెచ్ఎం పరిశీ లించి వారిని అభినందించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

ధన్వాడ, ఫిబ్రవరి 27 : తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతు లను మోసం చేస్తుందని బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు సునీల్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు కావస్తున్నా రైతులకు ఇంకా రైతు బంధు వేయలేదని, డిసెంబర్ 9న రూ.2ల క్షల రుణమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్‌రె డ్డి ఆ ఊసే ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. రైతుబంధు విషయంలో మళ్లీ మాటమారు స్తున్నారని మార్చి చివరి నాటికి రైతుబంధు ఇస్తామని చెబుతున్నారన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దేవరకద్ర, ఫిబ్రవరి 27 : మండలంలో ని బస్వాపూర్ గ్రామ సమీపంలోని వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు తానీల్దార్ శ్రీనివా స్ తెలిపారు. బస్వాపూర్ వాగులో మంగళ వారం మధ్యాహ్నం ఇసుక ట్రాక్టర్లు ఉన్న యని సమాచారం రావడంతో ఆర్ఐను వా గు వద్దకు పంపించడంతో వాగులో ఉన్న ట్రాక్టర్‌ను పోలీసులకు అప్పగించినట్లు తా నీల్దార్ పేర్కొన్నారు. అనుమతులు లేకుం డా వాగుల నుంచి అక్రమంగా ఇసుక తర లిస్తే వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

పల్స్ పోలియోపై శిక్షణ

ఊట్కూర్, ఫిబ్రవరి 27 : జాతీయ ప ల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వ చ్చే నెల మార్చి 3 నుంచి మూడు రోజులు నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీహెచ్‌సీ వైద్యు రాలు భవాని, ఎంపీహెచ్ఈవో విజయ్‌కు మార్ అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలకు పల్స్ పోలియో కార్య క్రమంపై శిక్షణ ఇచ్చారు.

ఆర్థిక అక్షరాస్యతపై 2కే రన్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27 : ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా జి ల్లా కేంద్రంలోని కలెక్టర్ బంగ్లా చౌరస్తా నుంచి తెలంగాణ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ శ్రీని వాస్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీని వాస్, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధి కారి పాండు, ఎల్‌డీఎం భాస్కర్ ఉన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

ఊట్కూర్, ఫిబ్రవరి 27 : బైక్ ప్రమా దంలో గాయపడి హైదరాబాద్ ఉస్మాని యా దవాఖానలో చికిత్స పొందుతున్న ఇంటర్ సెకండియర్ విద్యార్థి రవి (18) మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై గో కారి తెలిపారు. ఎస్సై సమాచారం మేరకు.. వారం రోజుల కిందట నిడుగుర్తి గ్రామానికి చెందిన రవి, అతని స్నేహితుడు జనార్దన్ తో కలిసి శ్రీశైలం పుణ్యక్షేత్రం దర్శనానికి బైక్‌పై వెళ్లారు. నాగర్‌కర్నూల్ సమీపంలో బైక్ అదుపు తప్పి పడిపోవడంతో ప్రమా దంలో రవి తీవ్రంగా గాయపడగా చికిత్స కోసం ఉస్మానియాలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.

మృతుడి తండ్రి మోనప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

జడ్చర్లటౌన్ : పెద్దఆదిరాల జెడ్పీహైస్కూల్‌లో ఉపాధ్యాయులైన విద్యార్థులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మాగనూర్/రాజాపూర్/మూసాపేట(అ డ్డాకుల)/దేవరకద్ర/జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 27 : మండలంలోని ఉజ్జెల్లి ప్రాథమికోన్నత పాఠ శాలలో మంగళవారం విద్యార్థులు స్వయం ప రిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌గా ప్రసాద్, డీఈవోగా కార్తీ క్, ఎంఈవోగా తరుణ్, హెచ్ఎంగా భవానీ వ్య వహరించారు. అదేవిధంగా రాజాపూర్ మండ ల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవా రం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ సందర